బల్దియాలో ఇంధన దందాపై విజి'లెన్స్'

- డీజిల్ లెక్కల్లో నెలకు రూ.5లక్షలు మాయమవుతున్నట్లు ఆరోపణలు

కోల్‌సిటీ, ఆగస్టు 28: రామగుండం నగర పాలక సంస్థలో ఇంధన దందాపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించినట్లు తెలిసింది. కొంత కాలంగా రామ గుండం కార్పొరేషన్‌లోని 50 ఆటో ట్రాలీలు, ఇతర వాహనాల్లో వినియోగిస్తున్న పెట్రోలు, డీజిల్‌లో పెద్ద ఎత్తున చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలున్నా యి. ఇదే విషయమై 25వ డివిజన్ కార్పొరేటర్ నగు నూరి సుమలత రాజు గతంలో డీజిల్ కుంభకోణంపై నిరసన చేపట్టడంతోపాటు స్థానిక మేయర్, కమిషన ర్‌లకు కూడా ఫిర్యాదు చేశారు. అయితే అవకతవకలు నివారించడంలో స్థానిక అధికారులు విఫలం కావ డంతో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించా లని హైదరాబాద్‌లో విజిలెన్స్ కమిషనర్‌కు సదరు కార్పొరేటర్ రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కార్పొ రేషన్‌లోని పారిశుధ్య విభాగంలో పెద్ద మొత్తంలో అవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్లారు. చెత్త సేకరణతోపాటు ఇతర

రోడ్డుప ఆగిపోయిన ఆటో ట్రాలీ డ్రైవర్‌ను ప్రశ్నిస్తున్న కార్పొరేటర్ సుమలత(ఫైల్)

వాహనాలకు సంబంధించి దాదాపు 70 నుంచి 80 వాహనాల్లో వినియోగిస్తున్న పెట్రోలు, డీజిల్‌లో నెలకు రూ.5లక్షల వరకు మాయం అవుతున్నట్లు ఆరోపించారు. ఈ సెక్షన్ బాధ్యతలు తీసుకున్న ఓ అధికారి చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన ఒకరిద్దరు అండదండలతో నెలకు పెట్రోలు, డీజిల్ కలిపి రూ.10లక్షలు బిల్లులు కావల్సి ఉండగా రూ.15లక్షల వరకు అవుతున్నా యని, ఆటో ట్రాలీలకు రోజుకు 4 లీటర్లు పెట్రోలు, వారానికి 30 లీటర్ల వరకు పోయాల్సి ఉంటుందనీ, కానీ సంబంధిత అధికారి డ్రైవర్లను వేధిస్తూ 18 లీట ర్లకు కుదిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఆటో ట్రాలీల డ్రైవర్లు గతంలో సదరు అధి కారితో గొడవకు కూడా దిగిన సందర్భాలు ఉన్నాయి. ఆయా డివిజన్లకు వెళ్లే ఆటో ట్రాలీల్లో డీజిల్ కుదించ డంతో వాహనాలు నడిరోడ్లపైనే నిలిచిన సంఘట నలూ ఉన్నాయి. దీనితో డ్రైవర్లు వాహనాలు రోడ్డుపై నిలిపి ఖాళీ బాటిళ్లు తీసుకొని మళ్లీ బంక్ వద్దకు వెళ్లి డీజిల్ తెచ్చుకొని వాహనాలను తీసుకవెళ్లే పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా ఆయా డివిజన్లకు చెత్త సేక రణకు వాహనాలు ఆలస్యంగా వెళ్తున్నాయి. కొన్ని వాహనాలు వెళ్లకపోయినా తిరిగినట్లు కూడా రికా ర్డులు సృష్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సదరు అధికారితోపాటు ఎగ్జామినర్, అకౌంటెంట్ అధికా రులు కలిసే ఈ అవకతవకలకు పాల్పడుతున్నట్లు విజిలెన్స్‌కు అందజేసిన ఫిర్యాదులో పొందుపర్చారు. ఈ డీజిల్ బాగోతం లెక్కలు తేల్చేందుకు విజిలెన్స్ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులో ఎవరెవరికి చేతులు మారుతున్నాయో బయట పడుతుందో లేదో చూడాల్సి ఉంది.

తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయం

ఉద్యోగాలు పొందిన విద్యార్థులను అభినందిస్తున్న దాసరి మనోహర్‌రెడ్డి

- ట్రినిటీ ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- ముగిసిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్
- ఉద్యోగాలకు 21 మంది ఎంపిక
- అభినందించిన మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి కమాన్, ఆగస్టు 28 : ట్రినిటీ విద్యాసంస్థలపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని విద్యాసం స్థల ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో బుధవారం బహుళ జాతి కంపెనీ జెన్ ప్యాక్ ద్వారా నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో 21 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందడం అభినందనీయమని దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థు లకు దాసరి మనోహర్‌రెడ్డి కంపెనీ అర్హత పత్రాలను అందజేసి మాట్లాడారు. తల్లి దండ్రులు తమ కళాశాలపై నమ్మకంతో ఇంజినీరింగ్‌లో చేర్పించినందుకు, వారికి బహుమతిగా నాలుగేళ్లుగా బీటెక్, ఎంబీఏ ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం మెగా ఆన్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ మేళాను నిర్వ హించి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలి పారు. ఇందులో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు తమ అనుభవాన్ని పెంపొం దించుకుని భవిష్యత్‌లో మరింత ఉన్నత మైన కంపెనీల్లో కొలువులు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి జాబ్ మేళా లను సద్వినియోగం చేసుకుని తల్లిదం డ్రులు, చదువు చెప్పిన గురువులు, విద్యా సంస్థలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువాల న్నారు. కార్యక్రమంలో జెన్ ప్యాక్ సౌత్ ఇండియా మేనేజర్ టాస్కర్ రీజినల్ కో-ఆర్డినేటర్ గంగాప్రసాద్, అకాడమిక్ డైరె క్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. గణేశ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఆరీఫ్, హెచ్‌వో డీలు డాక్టర్ నటరాజన్, రాజిరెడ్డి, స్వాతి, ప్రభాకర్, రాంమోహన్, టాస్క్ కో-ఆర్డి నేటర్స్ డాక్టర్ కౌసల్య, మధుశేఖర్, శ్రీలత, సాయి, శ్రావణి, సన, రిక్రూట్ మెంట్ రిప్రజెంటేటివ్ పాల్గొన్నారు.

సురక్షిత తాగునీరు సరఫరాకు పకడ్బందీ చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ఆగస్టు28: మిషన్ భగీరథ ద్వారా జనావాసాలకు సురక్షిత తాగునీటి సరఫరాకు పకడ్బందీ చర్యలు తీసుకోవా లని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మిషన్ భగీ రథ తాగు నీటి సరఫరాపై కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి కలెక్టర్ బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. మిషన్ భగీరథ, ఇతర తాగు నీటి వనరుల నీటి శుద్ధి ప్రక్రియ, నాణ్యా తా ప్రమాణాల పరీక్షల నిర్వహణ అంశా లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి, జనావాసానికి ఓవర్ హెడ్ ట్యాంకుల ద్వారా అవసరమైన మేర శుద్ధి చేసిన బల్క్ తాగునీరు సరఫరా పక డ్బందీగా జరగాలని గ్రిడ్ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజూ సరఫరా చేసే తాగునీరు నాణ్యతను ల్యాబ్‌లో పరీక్షించి రిపోర్ట్ రికార్డులో నమోదు చేయాలని సూచించారు. ఎక్కడైనా సరఫరాలో నీటి లీకేజీ ఇబ్బందులు ఏర్పడితే అందుబాటు నిధులతో మరమ్మత్తు పనులు త్వరితగ తిన చేపట్టాలని సూచించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హస్ట ల్స్, ప్రభుత్వ పాఠశాలలు తనిఖీ చేసి, అక్కడ అవసరాల మేర నీటి సరఫరా జరి గేలా చూడాలన్నారు. సమావేశంలో డీపీ వో ఆశాలత, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీనివాస్, గ్రిడ్ ఈఈ పూర్ణ చంద ర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు

కాల్వశ్రీరాంపూర్ : స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు28: ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై బీఆర్ ఎస్ శ్రేణులు కాల్వశ్రీరాంపూర్ లో బుధవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి పటాకులు కాల్చారు. రాజకీయంగా ఎదుర్కొనలేక కవితపై కక్షగట్టి కేసులు పెట్టి జైలులో వేశారని, చివరకు న్యాయం గెలిచిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ , బీఆ ర్ఎస్ నాయకులు నిదానపురం దేవయ్య, ఒడ్నాల శ్రీనివాస్, సువర్ణ బిట్టు, ఖదీర్, మాదాసి రాంచం ద్రం, తాత సాయికుమార్, చిలుముల రమేశ్, తదిత రుల పాల్గొన్నారు.

జూలపల్లి, ఆగస్టు 28 : ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై ఎలిగేడు మం డలం సుల్తాన్‌పూర్‌లో బుధవారం మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతిమోహన్‌రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పలువురికి స్వీట్లు పంచిపెట్టారు.

ఇంటింటి సర్వేపై బీఎల్వోలకు అవగాహన

ఓదెల, ఆగస్టు 28: ఓటరు సవరణ పై ఇంటింటి సర్వేలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై బీఎల్వోలకు మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం అవగాహన కల్పించా రు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి చనిపోయిన ఓటర్లను గుర్తించడం, కొత్త ఓటరు నమో దుకు సర్వే చేయాలన్నారు. 1జనవరి 2025 వరకు 18ఏళ్లు నిండుతున్న యువతీయువ కులను నమోదు చేయాలని కోరారు. ఓటరు లిస్ట్ తయారులో బీఎల్వోల పాత్ర కీలక మని, ఏలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో డీటీ అనిల్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

నకిలీ దవాఖానల్లో వైద్యశాఖ అధికారుల తనిఖీలు

క్లినిక్ లో మందులను పరిశీలిస్తున్న అధికారులు

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 28: పట్టణంలోని నకిలీ వైద్యశాలల్లో బుధవారం తనిఖీలు చేసినట్లు డాక్టర్ రాజుకుమార్ తెలిపారు. ఈ సందరర్భంగా డాక్టర్ రాజు కుమార్ మాట్లాడారు. పట్టణంలోపి భూంనగ ర్‌లో వైఎస్ క్లినిక్ అజీజ్, లోటాస్ క్లినిక్ పురుషోత్తం లకు చెందిన వైద్యశాలల్లో రికార్డులను పరిశీలించామ ని తెలిపారు. ప్రైవేట్ క్లినిక్ ముసుగులో విపరీతమైన మోతాదులె యాంటిబయో టిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తు న్నట్లు అందిన సమాచారం మేరకు తనిఖీలు చేస్తున్నా మని తెలిపారు. అనుమతి లేకుండా మెడికల్ షాపులు, ల్యాబ్‌లు నడుపుతున్నారని వివరించారు.

నేడు ఆర్ఎంపీ, పీఎంపీల వైద్య సేవల బంద్

పట్టణాలు, గ్రామాల్లో ఆర్ఎంపీ, పీఎంపీలు నిర్వ హిస్తున్న ప్రైవేట్ క్లీనిక్‌లపైన ప్రభుత్వం అవలంభి స్తున్న దాడులకు వ్యతిరేకంగా గురువారం వైద్య సేవలు బంద్ చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డిలు తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు పట్టణ కేంద్రంలోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం ఉంటుందని గ్రామీణ, పట్టణ ప్రాంత ఆర్ఎంపీలు, పీఎంపీలు హాజరు కావా లని పిలుపునిచ్చారు.

సెల్యూట్ చేస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్

స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో క్రమశిక్షణ

మంథని, ఆగస్టు 28: స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో విద్యార్థులకు క్రమ శిక్షణ అలవడుతుందని మంథని ఏఎస్ఐ మల్లయ్య అన్నారు. స్థానిక కాకతీయ హైస్కూల్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మల్లయ్య మాట్లాడారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌గా చేరితే సేవా భావంతో పాటు క్రమశిక్షణ అలవడు తాయని అన్నారు. పట్టణంలోనే మొట్ట మొదటి సారిగా కాకతీయ పాఠశాలలోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పై అభినం దించారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలకు చిన్న నాటి నుంచే సేవా భావం ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా స్కౌట్ గైడ్స్ ప్రతినిధులు జొన్నల రవీందర్, జ్యోతి, శంకర్, యాదగిరిగౌడ్, డైరెక్టర్లు రవి, కిరణ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, స్రవంతి, పావని పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ మండల కార్యవర్గం

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు28: పీఆర్టీయూ టీఎస్ మండల కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. అధ్యక్షుడిగా ముంజాల హరికృష్ణగౌడ్, ప్రధాన కార్య దర్శిగా కడారి నవీన్, అసోసియేట్ అధ్యక్షుడిగా కూచయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా సునీత, మండల కార్యదర్శిగా కనక రత్నంలను ఎన్నుకున్నారు.అనంతరం మండల సర్వసభ్య సమా వేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్, ఎంఎన్‌వో మహేశ్, మండల బాధ్యులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

కమాన్‌పూర్, ఆగస్టు 28 : జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసి వాటర్ ప్లాంట్‌ను కార్యదర్శి అంబటి శంకర్ బుధవారం ప్రారంభించారు. ఇక్కడ ఇన్‌చార్జి హెచ్‌ఎం గంగారం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ స్వరూప, వీవోఏ ప్రేమలత, కారొబార్ భూమయ్య తదితరులున్నారు.

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

ముత్తారం, ఆగస్టు 28: ఖమ్మంపల్లి అంగన్ వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో ఎం సురేష్ బుధవారం సందర్శిం చారు. కేంద్రానికి వచ్చే చిన్నారుల సంఖ్యను టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నారులతో కొంత సేపు ముచ్చటించారు.

రమేశ్ కుటుంబాన్ని ఆదుకుంటాం

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 28: సీనియర్ జర్నలిస్టు పెరుక రమేశ్ కుటుంబాన్ని ఆదుకుంటాని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. పట్టణంలోని బండారి కుంటకు చెందిన రమేశ్ గుండె పోటుతో చనిపోయాడు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే విజయ రమణారావు పరామర్శించారు. రమేశ్ భౌతికకాయంపై పూల మాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహ ర్‌రెడ్డి, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంటస్వామి, మాజీ జడ్పీటీసీ లు గంట రాములు, సారయ్యగౌడ్, జర్నలిస్టులు మల్లెబొయిన శ్రీని వాస్, నరేంద్రచారి, శ్రీమన్నారాయణ, మనోహర్‌రావు, దొమ్మటి రాజేశ్, పులిపాక రామకృష్ణ, సుభాష్, కల్యాణ్, శ్రీనివాస్,తిరు పతి, ప్రసాద్, వంశీ, శంకర్‌గౌడ్, అంజి పరామర్శించారు.

మున్సిపల్ సిబ్బందికి రెయిన్ కోట్లు

రెయిన్ కోట్లు అందజేస్తున్న మేయర్,కమిషనర్

కోల్‌సిటీ, ఆగస్టు 28: రామగుండం నగర పాలక సంస్థలో పని చేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బందికి రెయిన్ కోట్లను అందజేశారు. బల్దియా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్ర మంలో మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ రెయిన్ కోట్లను పంపిణీ చేశారు. అంతకుముందు మెప్మా సిబ్బంది తో సమావేశమయారు. ఈనెల 31న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ చెక్కులు పంపిణీ చేస్తారని, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా చూడాలని ఆర్పీలకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ముస్తఫా, బొంతల రాజేశ్, నాయకులు పెద్దెల్లి ప్రకాశ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మురళీధర్‌రావు, యాకయ్య, ఎన్విరాన్ మెంట్ ఇంజినీర్ మధుకర్ పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యం

జ్యోతినగర్ : పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జ్యోతినగర్, ఆగస్టు 28: సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. ఎన్టీ పీసీ టీటీఎస్‌లోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు ప్రాధా న్యమిస్తున్నదని చెప్పారు .హైదరాబాద్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముందుకు వచ్చార న్నారు. రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో క్రీడా పోటీలు నిర్వహించేందుకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన క్రీడా పోటీల్లో రామగుండం ఈస్ట్, వెస్ట్ జోన్‌లతో పాటు అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన బాల బాలికలు అండర్ 14, 17 విభాగాల్లో కబడ్డీ, , ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఇక్కడ పాఠశాలల హెచ్‌ఎంలు జయరాజ్, జింక మల్లేశం, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు ఉన్నారు.

ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

మంథని, ఆగస్టు 28: స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభమ య్యాయి. మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్ రెడ్డి పోటీలను ప్రారంభించి విద్యార్థు లను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆమె విద్యార్థులతో సరదాగా కబడ్డీ ఆడారు. తొలి రోజు మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండ లాల్లోని జడ్పీ, ఎంపీ, కేజీబీవీ, మైనార్టీ, గురుకుల, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 250 విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హను మంతు, ఎంఈవో లక్ష్మి, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్, జోనల్ సెక్రెటరీ మాధురి, పీఈటీలు, పీడీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడలతో సామాజిక అభివృద్ధి :డీవైఎస్‌వో

సుల్తానాబాద్, ఆగస్టు 28 : క్రీడలతో సామాజిక అభివృద్ధి సాధ్యమని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సురేశ్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని సెయిం ట్ మేరీస్ స్కూల్‌లో మండల స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడోత్సవాలను డీవైఎస్‌వో సురేశ్ ప్రారంభించారు. పాఠశాల స్థాయిలోనే క్రీడలకు ప్రాధాన్యతను పెంచా లన్నారు. తొలి రోజు బాలికలకు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి జోన్ పోటీలకు పంపనున్నట్లు మండల కన్వీనర్ ప్రణయ్ తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, దాసరి రమేస్, కుమార్ కిషో ర్, స్కూల్ ఫాదర్, పీఈటీలు గెల్లు మధుకర్, అలేటి సంపత్, బొల్లి సత్యం, మధు తదితరులున్నారు.

3 నుంచి క్రీడాపోటీలు

పెద్దపల్లి రూరల్, ఆగస్టు 28: స్కూల్ గేమ్స్ ఫెడ రేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండల స్థాయి క్రీడా పోటీలను జిల్లా కేంద్రంలోని ఇండియా మిషన్ సెకండరీ పాఠశాలలో సెప్టెంబర్ 3 నుంచి 6 వతేదీ వరకు నిర్వహించనున్నట్లు ఎంఈవో సురేందర్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లకు చెందిన 14 నుంచి 17 ఏళ్లలోపు బాల బాలి కలు వేర్వేరుగా పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఇందులో ప్రతిభ చాటిన క్రీడాకారు లను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలను విజయవంతం చేసేం దుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

మంథని : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్ పర్సన్ రమాసురేశ్ రెడ్డి

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

ధర్మారం,ఆగస్టు28: సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరిం చాలని కోరుతూ కలెక్టర్ కోయ శ్రీహర్షకు విజ్ఞప్తి చేశారు. బుధవారం కొత్తూరుకు వచ్చిన కలెక్టర్‌కు సమగ్ర శిక్ష ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు.

విద్యుత్ అమరులకు నివాళి

కోల్‌సిటీ, ఆగస్టు 28: గోదావరిఖనిలోని ఐఎఫ్‌టీయూ కార్యా లయంలో బుధవారం విద్యుత్ అమరులకు నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఈ నరేశ్ మాట్లాడారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం చంద్రబాబు ప్రభుత్వం కరెంట్ చార్జీలను పెంచ డాన్ని నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేపట్టగా నాటి సీఎం పోలీసులతో కాల్పులు జరిపించారన్నారు. బాష్పవాయువు ప్రయోగించి ఎంతోమందిని పొట్టనబెట్టుకున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు అవలంబిస్తున్నదని, ప్రజాపోరాటా లతో తిప్పికొట్టాలన్నారు. నాయకులు మల్లేశం, ఆడెపు శ్రీనివాస్, వెంకటేశ్, సంతోష్, శ్రీనివాస్, రాజు, రవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

జూలపల్లి, ఆగస్టు 28 : కుమ్మరికుంట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. పూదరి మల్లేశం, ఆవుల స్వామి బైక్‌లపై వెళ్తున్నారు. జూలపల్లి లోని మార్కెట్ యార్డు సమీపంలో రోడ్డుపై ఉన్న గుంతను ఎవ రికి వారే తప్పించే క్రమంలో వాహనాలు అదుపు తప్పడంతో గాయపడ్డారు. స్వామి తలకు, మల్లేశం కాళ్లు, చేతులకు బలమైన దెబ్బలు తగిలాయి. వారికి పీహెచ్‌సీలో వైద్యాధికారి సంపత్‌రెడ్డి చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం 108లో కరీం నగర్‌కు తరలించారు.

ఆలయానికి రిటైర్డ్ ఉద్యోగి విరాళం

రామగిరి, ఆగస్టు 28: రత్నాపూర్‌లో హనుమాన్ దేవాలయా నికి రిటైర్డు ఉద్యోగి కొప్పుల శేషగిరి రావు -వినోద దంపతులు ఇనుప గేటు విరాళంగా అందజేశారు. బహుకరించారు. కరీంనగర్‌లో నివాసం ఉండే ఆయన సుమారు రూ.14వేల ఖర్చుతో దీన్ని తయారు చేయించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పాండవలొంక ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు28: జాఫ ర్‌ఖాన్‌పేట శివారులో గల పాండవలొం కను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా మని మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ పేర్కొన్నారు. వెన్నంపల్లి కి చెందిన ఓ భక్తుడు పాండవలొంక లో సొంతంగా విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా పాండవలొంక ప్రాంతాన్ని పరిశీలించారు. విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ ఎంపీపీ మాట్లాడారు. ఈ ప్రాంత సమ స్యల గురించి ఎమ్మెల్యేకు వివరిస్తాన న్నారు. శ్రావణ మాసం లో ఇక్కడ భక్తుల సందడి ఎక్కువగా ఉంటుందని. జాఫర్ ఖాన్‌పేట గ్రామం నుంచి పాండవలొంక వరకు రహదారి నిర్మించేందుకు ఎమ్మెల్యే కు విన్నవిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలపై అవగాహన సదస్సు

పెద్దపల్లి టౌన్, ఆగస్టు 28: బ్రిటీష్ కాలం నాటి కార్మిక చట్టాలను మార్చాలని ఏన్నో యేండ్లుగా పోరాడుతున్న కార్మిక సంఘాల కోరిక మేరకు కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు చేసి నూతన చట్టా లను అమల్లోకి తెచ్చిందని బీఎంఎస్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బూర్ల లక్ష్మినారాయణ, కంది శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నూతన చట్టాలపై కార్మికులకు అవగాహన కల్పించేందుకు సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సదస్సుకు పెద్ద సంఖ్యలో కార్మికులు తరలిరావాలని లు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దప ల్లిలో వారు విలేకరులతో మాట్లాడారు. సెప్టెంబర్ 1న భాగ్యనగరంలోని కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలలో కార్మిక చట్టాలపైన అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రప్ర భుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ కార్మిక చట్టాలపై ప్రతి కార్మికుడు అవగా హన కలిగి ఉండాలనే ఉద్దేశంతో సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రప్ర భుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లలో రెండు లేబర్ కోడ్‌లు కార్మికులకు వ్య తిరేకంగా ఉన్నాయన్నారు. వాటిని మా ర్చాలని కోరుతూ కార్మికులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్మికులు తరలిరావాలని కోరారు.

సీజనల్ వ్యాధుల నివారణకు సమష్టి కృషి

గురుకుల పాఠశాలలో దుస్తులను తిలకిస్తున్న కలెక్టర్

ధర్మారం,ఆగస్టు 28: అధికారులు సమన్వయం చేసు కుంటూ గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. కలె క్టర్ మండలంలో బుధవారం విస్తృ తంగా పర్యటించారు. కొత్తూరు, కటికెనపల్లి, మల్లాపూర్‌లోని పాఠశాలలను సందర్శిం చారు. లంబాడి తండాలో పర్యటించి పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలని అక్కడి ప్రజలకు సూచించారు. మల్లా పూర్ గురుకులంలో వొకేషనల్ విద్యార్థినులు తయారు చేసిన ఫ్యాషన్ డిజైన్ దుస్తులను పరిశీలించి ప్రశంసించారు. కటికనపల్లి రైతు వేదికలో వెళ్లి రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల వివరాల నమోదును పరిశీలించారు. ధర్మారంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రా మాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్క రించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజిత, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీ వో రమేశ్, మల్లాపూర్ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ దేవ సేన,ఎంఏవో బండ రాజు, కొత్తూరు,కటికెనపల్లి జడ్పీ,పీఎస్ హెచ్‌ఎంలు, కే సత్యం, మల్లేశం, జీ చెన్నా రెడ్డి, మిషన్ భగీరథ డీఈఈలు రాజ్ కుమార్, రోహిత్, సిబ్బంది పాల్గొన్నారు.

మైదంబండలో వైద్య శిబిరం

ముత్తారం, ఆగస్టు 28: ఖమ్మంపల్లిలో మండల వైద్యాధికారి అమరేందర్ రావు ఆధ్వర్యంలో హెల్త్ క్యాం పు ఏర్పాటు చేశారు. జ్వరాలతో బాధపడుతున్న వారి రక్తనమూనాలు సేకరించారు. 75 మంది ఈ వైద్య శిబి రాన్ని వినియోగించుకోగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉండకుం డా చూడాలన్నారు. ఇక్కడ మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్, ఎంపీడీవో సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్